శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## గన్నవరంలో జగనన్నకు శుభాకాంక్షలు చెప్పిన కావలి ఎమ్మెల్యే



**కావలి రూరల్ జూన్ 1 ప్రభాతవార్త** :విదేశి యాత్ర ముగించుకుని శనివారం గన్నవరం విమానాశ్రయంనకు చేరుకున్న, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని కలసి శుభాకాంక్షలు చెప్పిన కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి. సిఎం జగన్మోహన్‌రెడ్డికి శాలువా వేస్తున్నసమయంలో కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి చేతులోనుంచి శాలువాను సిఎం జగన్మోహన్‌రెడ్డి తీసుకొని, "ప్రతాపన్న మీకుకూడా మంచి రోజులు వస్తు న్నాయ్... అడ్వాన్స్ శుభాకాంక్షలు" అని ఎమ్మెల్యేకుచెప్పి అదే శాలువాను కప్పిన సిఎం జగన్మోహన్‌రెడ్డి అని ఒ ప్రకటనలో తెలిపారు.

# కౌంటింగ్ ప్రదేశంలో మూడంచెల భద్రత




**నెల్లూరు క్రైం, జూన్ 1, ప్రభాతవార్త** ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ జరిగేలా కౌంటింగ్ కేంద్రం వద్ద మూడంచెలభద్రతతో కట్టుదిట్టమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎస్పి ఆరిఫ్ హాఫీజ్ స్పష్టం చేశారు. కౌంటింగ్ కేంద్రం వద్ద బారికేడ్ల ఏర్పాట్లు కనుపర్తిపాడు జడ్పి హైస్కూల్ నందు పార్టీ అభ్యర్థులు, నాయకుల పార్కింగ్ ప్రాంతాలను శనివారం స్వయంగా సందర్శించిన ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. కౌంటింగ్ కేంద్రమైన ప్రియదర్శిని ఇంజినీరింగ్ కాలేజ్ చుట్టు పక్కల భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం ఎస్పి మాట్లాడుతూ కౌంటింగ్ సెంటర్ వద్ద పోలీస్ యాక్ 30, 144 సెక్షన్లు అమలులో ఉన్నందున ప్రజలు గుంపులు గుంపులుగా తిరుగరాదన్నారు. కౌంటింగ్ కేంద్రానికి 100 మీటర్ల పరిధిలో ప్రజలు గుంపులు గుంపులుగా ఉండటం గానీ, సమావేశాలు గానీ నిర్వహించరాదని హెచ్చరించారు. అభ్యర్థులు, ఏజెంట్ల యొక్క వాహనాల నిర్ధారించడబడిన స్థలం నందు మాత్రమే పార్కింగ్ చేయాలని, అభ్యర్థులు, ఏజెంట్లు ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అభ్యర్థులు, ఏజెంట్లు ఇతర అభ్యర్థులు, ఏజెంట్లతో ఎలాంటి వాగ్వివాదాలకు దిగారాదని, ఏవైనా సందేహాలు వుంటే సంబంధిత ఆర్‌వోతో సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు. ఏజెంట్స్ తప్పనిసరిగా జారీ చేసి ఐడి కార్డు, ఆధార్ తీసుకురావాలని, కేవలం తెల్లకాగితం, బాల్ పెన్ మాత్రమే అనుమతించడం జరుగుతుందని చెప్పారు. మొబైల్, ఇంక్ పెన్, వాటర్ బాటిల్, అగ్గిపెట్టె వంటివి ఏజెంట్స్ తీసుకురావద్దని స్పష్టం చేశారు. ఎన్నిక ఫలితాలు వెలువడిన తరువాత గెలుపొందిన అభ్యర్థి వారి మద్దతు దారులు, విజయోత్సవ ర్యాలీలు నిర్వహించడం, డప్పులు వాయించడం, బాణాసంచా పేల్చడం వంటివి పూర్తిగా నిషేదం ఉందని స్పష్టం చేశారు. కౌంటింగ్ కేంద్రాన్ని రెడ్ జోన్‌గా గుర్తించినందున కౌంటింగ్ కేంద్రాల పరిసరాల్లో ఎవరూ డ్రోన్‌లను ఎగురవేయకూడదని చెప్పారు. సమస్యాత్మక ప్రాంతాలలో ముందస్తుగా జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ వారు విధించిన ఆంక్షలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## సింహవాహనంపైన కామాక్షితాయి



**బుచ్చి జూన్ 1 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి సన్నిధిలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా కామాక్షితాయి అమ్మవారు సింహవాహనంపైన భక్తులకు దర్శనమిచ్చారు. కామాక్షితాయి అమ్మవారు గ్రామంలో సింహవాహనంపైన సంచరిస్తే దుష్టశక్తులన్ని పారిపోతాయని పురణా కధలు చెబుతున్నాయి. ఉదయం తిరుచా ఉత్సవం వైభవంగా నిర్వహించారు. తిరుచా ఉత్సవ



ఉభయకర్తలుగా కీర్తి శేషులు శ్రీశైలం రామూర్తి కుమారులు, సింహవాహనం ఉభయకర్తలుగా కీర్తిశేషులు కందికట్టు కామేశ్వరరావు కుమారులు మరియు కందికట్టు శివకుమార్, కందికట్టు సుబ్బారావు, కందికట్టు వెంకటరమణ మ్య జొన్నవాడ వారు వ్యవహారించారు. కార్యక్రమాలను ఆలయ ఇఒ విరుపార్ఝుల గిరికృష్ణ పర్యవేక్షించారు. అమ్మవారిని దర్శించుకు నేందుకు పెద్దఎత్తున భక్తులు పాల్గోన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ఇఒ తెలిపారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అత్యంత సుందరంగా అలంకరించారు.

## ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని పరిశీలించిన కె. సంతోష రావు

**నెల్లూరు, జూన్ 1, ప్రభాతవార్త - వైద్యం** నెల్లూరు జిల్లాకు సంబంధించి స్ట్రాంగ్ రూమ్స్, కౌంటింగ్ కేంద్రం అయిన ప్రియదర్శిని ఇంజనీరింగ్ కాలేజ్‌లో విద్యుత్ సరఫరా ఏర్పాట్లను స్వయంగా, ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోష రావు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలోని అన్ని స్ట్రాంగ్ రూమ్స్‌కు, కౌంటింగ్ కేంద్రాలకు నిరంతర విద్యుత్‌ను అందిస్తున్నామని అని తెలిపారు. ఎస్పీడిసిఎల్ అన్ని జిల్లాలలో కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడు షిఫ్టలలో మా సిబ్బంది డ్యూటీ చేస్తున్నారని ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. నెల్లూరు జిల్లా కౌంటింగ్ కేంద్రమైన ప్రియదర్శిని కాలేజ్ నందు ఏర్పాట్లు చాలా చక్కగా చేశారని తెలిపారు. 220 కెవి సబ్ స్టేషన్స్, 132 కెవి సబ్ స్టేషన్స్, 33 కెవి సబ్ స్టేషన్స్ నందు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ స్థాయి అధికారులను డ్యూటీలలో ఉంచుతున్నామని ఎక్కడ విద్యుత్ పరంగా చిన్న సమస్య కూడా తలెత్తకూడదని ఆదేశాలు కూడ ఇచ్చి ఉన్నామని తెలిపారు. అలాగే వినియోగదారులకు కూడా అంతరాయరహిత విద్యుత్‌ను అందించమని ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యవేక్షక ఇంజనీర్ వి. విజయన్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్పొరేట్ ఆఫీసర్ గంగాధర్ రెడ్డి, నెల్లూరు టౌన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎ. సోమశేఖర్ రెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ అశోక్, భాను నాయక్, అసిస్టెంట్ ఇంజనీర్ లక్ష్మి సిబ్బంది పాల్గొన్నారు.

## అందరిపై ఆంజనేయుడి ఆశీస్సులు ఉండాలి



**నెల్లూరుకల్చరల్ జూన్ 1,ప్రభాతవార్త:** నెల్లూరు నగరం 3వ డివిజన్‌లో శ్రీ అభయ ఆంజనేయస్వామి వారి పున: విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నారాయణ విద్యాసంస్థల .ఈఎం వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి విచ్చేశారు. ముందుగా స్థానిక టిడిపి నాయకులు ,అర్యకులు వేమిరెడ్డి ఘన స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి అభయ ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అభయ ఆంజనేయస్వామి చల్లని దీవెనలు..ఈశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలు. ఆయూర్ ఆరోగ్యాలు, అష్టైశ్వరాలతో జీవించాలని వేమిరెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు, భక్తులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

## అభయాంజనేయస్వామి వారికి ప్రత్యేకాభిషేకాలు, ఆకుపూజ



**బుచ్చి జూన్ 1 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం ముంబాయి రహదారిలోని శ్రీవేణుగోపాలస్వామి వారి సన్నిధిలో హనుమజ్జయంతినిపురస్కరించుకొని అభయాంజనేయస్వామి వారికి ప్రత్యేకాభిషేకాలు, పూజలు నిర్వ హించారు. స్వామి వారికి ప్రత్యేకంగా ఆకుపూజ చేశారు. భక్తులు పెద్దఎత్తున పాల్గోని స్వామి వారిని దర్శించు కున్నారు. మద్యహ్నం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీవేణుగోపాల స్వామి దేవస్దానం ప్రెసిడెంట్ ఇమ్మడి శెట్టి గోవిందయ్య, కార్యక్రమ నిర్వహణ తన్నీరు నారాయణస్వామి పర్యవేక్షించారు.

## వైభవంగా హనుమత్ గాయత్రి హోమం



**కోవూరు, జూన్ 1 ప్రభాతవార్త** : కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో హనుమత్ జయంతి ఉత్సవాల్లో భాగంగా శనివారం ఆలయంలో ప్రాత:కాలమునే స్వామివారికి శుప్రభాతం, పంచామృ తస్తపన, సహస్ర నామార్చన, కార్యక్రమాలను సాంప్రదాయబద్ధంగా ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజా చార్యుల ఆధ్వర్యంలో చేపట్టారు. అనంతరం హనుమత్ గాయత్రి హోమాన్ని రుత్వికులు శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యంలోభక్తిశ్రద్ధలతో చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా హనుమాన్ చాలీసా భక్తబృందం వ్యవహరించారు. ఈ సందర్భంగా స్వామివారికి 11 రకాల పండ్ల రసాలతో మహా అభిషేక కార్యక్రమాలను కన్నుల పండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు జయప్రకాష్ స్వామి, రాఘవాచార్యులు, సుబ్బయ్య స్వామి, నందకుమార్ స్వామి, భక్తులు ఉన్నారు.

## అభయ ఆంజనేయస్వామిని దర్శించుకున్న భక్తులు



**ఉదయగిరి, జూన్1, ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని దుర్గం పల్లి గ్రామంలో వెలిసిన అభయాం జనేయస్వామి ఆలయానికి శనివారం భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా మహిమగల అంజనేయస్వామికి పూజలు నిర్వహించిన భక్తులు, పూజారులు అందించిన తీర్థప్రసాదాలను భక్తితో స్వీకరించారు. ప్రత్యేకంగా అలంకరించిన అభయాం జనేయ స్వామిని దర్శించుకున్న భక్తులు టి.బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో అందించిన అరటిపండ్లు, మజ్జిగ తీసుకుని ఎండ వేడిమి నుండి ఉపశమనం లభించినందుకు దాతకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగి శ్రీనివాసులు, ఆలయకర్త రాజా తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణాపురంలో 17 మద్యం బాటిళ్లు పట్టివేత



**ఉలవపాడు, జూన్ 1, ప్రభాతవార్త** ఉలవపాడు మండలంలో ప్రజల భద్రత కోసమే కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు ఎస్సై బాజిరెడ్డి తెలిపారు. కార్డెన్ సెర్చ్‌లో భాగంగా కృష్ణాపురం గ్రామంలో శనివారం తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలో నక్క చిన్న నరసింహులు దుకాణంలో 17 మద్యం బాటిళ్లను పట్టుకొని అతణ్ణి అరెస్టు చేసినట్లు ఎస్సై బాజిరెడ్డి తెలిపారు. కేసు నమోదు చేసినట్లు బాజిరెడ్డి తెలిపారు.

## ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రతి ఒక్కరూ సహకరించాలి




**ఉదయగిరి, జూన్1, ప్రభాతవార్త** మండలకేంద్రమైన ఉదయగిరిలోని బస్టాండ్ సెంటర్లో ఉదయగిరి సిఐ వి.గిరిబాబు తన సిబ్బందితో కలిసి పోలీసు కవాతును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం సాయంత్రం ఎగ్జిట్ పోల్స్ మీడియా సంస్థలు విడుదల చేసే క్రమంలో ఎక్కడా కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ, డిఎస్పీ ఆదేశాల మేరకు ఉదయగిరి సర్కిల్ పరిధిలో పూర్తిస్థాయి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఏ పార్టీకి చెందిన వారైనా కూడా ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ప్రవర్తిస్తే ఉపేక్షించే ప్రశ్న లేదని గట్టిగా హెచ్చరించారు. జూన్ 6వ తేదీ వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఆంధ్రప్రదేశ్ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. అంతేకాకుండా విజయోత్సవ ర్యాలీలు, బాణాసంచా కాల్పడాలు లాంటి వాటికి అనుమతులు లేవని, ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఇంద్రసేనారెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కౌంటింగ్ ఏజెంట్లు ఎన్నికల కమిషన్ ఆదేశాలు పాటించాలి




**ఉదయగిరి, జూన్1, ప్రభాతవార్త** నియోజకవర్గ ముఖ్యకేంద్రమైన ఉదయగిరిలోని తహశీల్దార్ కార్యాలయంలో ఆర్వో రాజా రమేష్ ప్రేమ్‌కుమార్ అసిస్టెంట్ ఆర్వో నెహ్రూబాబు ఆధ్వర్యంలో నియోజకవర్గానికి చెందిన అన్ని పార్టీలకు సంబంధించిన ఏజెంట్లను నెల్లూరులోని ప్రియదర్శిని కాలేజీలో ఏర్పాటు చేసిన కౌటింగ్ సెంటర్ నందు అన్ని ఎన్నికల నియమావళిని వివరించడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎలక్షన్ కమీషన్ ఇచ్చిన ఆదేశాల మేరకు ప్రతి పార్టీకి చెందిన వారు కౌటింగ్ సెంటర్‌నందు ఏజెంట్‌గా వెళ్లినప్పుడు ఎలక్షన్ కమీషన్ నియమించిన నియమ నిబంధనలకులోబడి నడుచుకోవాలని వారు సూచించారు. ఏ పార్టీ గెలిచినా విజయోత్సవ ర్యాలీలు, బాణాసంచా లాంటివి చేయకుండా ప్రజలకు అశాంతి సౌకర్యాలు, కల్పించకూడదని పాల్గొన్న డిఎస్పీ వెంకటరమణ సూచించారు. ఈ కార్యక్రమానికి ఇరుపార్టీల నుండికౌంటింగ్‌ఏజెంట్లు పాల్గొనడం జరిగింది. ప్రజలకు శాంతి, భద్రతలు కల్పించాలన్నారు.

## కల్ప వృక్ష వాహనం పై శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి విహారం



**పొదలకూరు, జూన్ 1, ప్రభాతవార్త** పొదలకూరులోని శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం కల్ప వృక్ష వాహన సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి వివిధ రకాల సుగంధద్రవ్యాలతో అభిషేకం నిర్వహించి వివిధ పుష్పాలతో అలంకరణ చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించి తీర్థ, ప్రసాదాలను అందజేసారు. సాయంత్రం కల్ప వృక్ష వాహనం పై స్వామి వారిని ఆశీనులను చేసి పురవీధుల్లో ఊరేగిస్తూ భక్తులు హారతులిచ్చారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా ఆకులూరు మధుసూధన్ రావు, ఆకులూరు హేమంత్ కుమార్ దంపతులు వ్యవహరించారు.

## హనుమత్ జయంతి భాగంగా స్వామివారికి విశ్వక్సేన ఆరాధనం





**కోవూరు, జూన్ 1 ప్రభాతవార్త** : హనుమత్ జయంతి ఉత్సవాల్లో భాగంగా శని వారం ఆలయ ప్రాంగణంలో స్వామి వా రికి విశ్వక్సేన ఆరాధనం , పుణ్యాహవ చనం, పంచ గవ్యారాధన కార్యక్రమాలను ఆలయ ప్రధాన రుత్వికులు నాగరా జాచార్యుల ఆధ్వర్యంలో రుత్వికులు భక్తిశ్రద్ధలతో చేపట్టారు. ఈ సంద ర్భంగా శ్రీకాంతాచార్యులు ఆధ్వర్యంలో హోమం నిర్వహించి పూర్ణావతి కార్యక్రమాలు ఘ నంగా చేపట్టారు. అనంతరం స్వామివారి విగ్రహానికి భక్తులచే ప్రత్యేకంగా పాలాభిషేకం చేయించారు. ఈ సందర్భంగా ఆల య ప్రాంగణంలో కలిశ ఊరేగింపు కార్యక్రమాలను అత్యంత వైభవంగా చేపట్టారు. రుత్వికులు జయప్రకాష్ స్వామి, రాఘవాచార్యులు, సుబ్బయ్య, స్వామి, నందకుమార్ స్వామి, భక్తులు ఉన్నారు.

## 300 వెండి డాలర్లు పంపిణీ



**కోవూరు, జూన్ 1 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానంలో హనుమజ్జయంతి ఉత్సవాల్లో భాగంగా పెద్ది ప్రభావతి జ్ఞాపకార్థం వారి కుమారుడు పెద్ది మారుతీ నాగా ర్జున, కోడలు సత్యవతి ఆధ్వర్యంలో మూడు సంవ త్సరాల లోపు చిన్నారులకు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రధాన అర్చకులు నాగరాజా చార్యుల ఆధ్వర్యంలో చిన్నారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా హనుమజ్జయంతి ఉత్సవాలు భక్తుల సహకారంతో అంగరంగ వైభవంగా జరుగుతు న్నా యన్నారు. శనివారం చిన్నారులకు ఈ వెండి డాలర్లు పంపిణీ చేసిన దివంగత పెద్ది ప్రభావతి కుటుంబ సభ్యులకు ప్రత్యేకంగా ఆ స్వామివారి కరుణా కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని ఆశీర్వదిస్తున్నామన్నారు. ఈ తొమ్మిది రోజుల పాటు ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహించిన దాతలు, భక్తులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. రుత్వికులు, భక్తులు ఉన్నారు.

## హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గోన్న కావ్య కృష్ణారెడ్డి



**కావలి రూరల్ జూన్ 1 ప్రభాతవార్త** : హనుమాన్ జయంతి వేడుకల్లో భాగంగా కావలి పట్టణంలోని వెంగల రావు నగర్, ట్రంక్ రోడ్డులోని దక్షణం పేటలో ఉన్న రామాలయం నందు శనివారం జరిగిన హనుమాన్ జయంతి వేడుకల్లో తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కావ్య కృష్ణారెడ్డి పాల్గోన్నారు. ఆలయాల్లో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంల్లో ఆయన పాల్గోన్నారు. ఈ సందర్భంగా ఆయన కావలి నియోజకవర్గం ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. అనంతరం వెంగలరావు నగర్ అంజనేయస్వామి ఆలయం వద్ద అలా శ్రీనివాసులు అధ్వర్యంలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గోని, స్వయంగా వడ్డిస్తూ భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యమ్రంలో పెద్ద ఎత్తున టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

## నీటి నిల్వలు లేకుండా చూడాలి



**నెల్లూరు, జూన్ 1, ప్రభాతవార్త – వైద్యం :** మన పరిసర ప్రాంతాల్లోని గుంతలను పూడ్చి నీటి నిలువ లేకుండా చూడాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మల్లి పెంచలయ్య సూచించారు. శనివారం మలేరియా వ్యతిరేక మాసోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పెంచలయ్య, జిల్లా మలేరియా అధికారిణి ఈ. హుసేనమ్మల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా మలేరియా అధికారిణి హుసేనమ్మ మాట్లాడుతూ లక్ష్మాపతి చేరువులో మలేరియా రహిత సమాజం అనే నినాదంతో వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రజలలో అవగాహన కల్పించాలని కోరారు. ప్రజలు తమ ఇంటి పరిసరాలలో వున్న నీటి గుంటలను పూడ్చాలని, దోమలు గ్రుడ్లు పెట్టకుండా నీటి నిల్వలు లేకుండా చూడాలని కోరారు. దోమలు పుట్టకుండా దోమలు కుట్టకుండా ప్రజలందరూ తప్పనిసరిగా దోమ తెరలు వాడాలని, దోమలు కుట్టకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## కొండసముద్రంలో క్లోరినేషన్

**వలేటివారిపాలెం, జూన్ 1, ప్రభాతవార్త :** మండలంలోని కొండసముద్రం గ్రామంలోని ఓవర్‌హెడ్ ట్యాంకు ను సర్పంచ్ మస్తం వెంగమ్మ ఆధ్వర్యంలో శుభ్రపరిచారు గత కొంతకాలంగా రక్షితమంచినీరు అపరిశుభ్రతకు గురైంది.దీంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఈ నేపధ్యంలో సర్పంచ్ వెంగమ్మ చొరవతో శుక్రవారం పంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో ఓవర్‌హెడ్ ట్యాంకు తోపాటుబావిలోసైతం బ్లీచింగ్ చల్లి శుభ్రపరిచారు.



## వేసవి విజ్ఞాన శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, జూన్ 1 ప్రభాతవార్త :** ఈ వేసవి సెలవుల్లో పిల్లలకు సంబంధించి విజ్ఞానాన్ని మరింత మెరుగుపరచేందుకు గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన వేసవి విజ్ఞాన శిబిరాలను వారు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని లైబ్రేరియన్ సురేంద్ర అన్నారు. కోవూరులోని శాఖా గ్రంథాలయంలో శనివారం విద్యార్థులకు క్విజ్ పోటీలు , డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి శిబిరాల వలన విద్యార్థుల్లో దాగి ఉన్న అనేక నైపుణ్యాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి విద్యార్థి ఈ శిబిరాలను తమకు అవసరమయ్యే రీతిలో మలుచుకోవాలన్నారు. ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్లు పి. రంగారెడ్డి, భాస్కర్‌రావు పిల్లలకు పలు విషయాలపై అవగాహన కల్పించారు.

## జనహిత వాత్సల్యలో అన్నదాన కార్యక్రమం



**నెల్లూరు టౌన్, జూన్ 1, ప్రభాతవార్త :** నెల్లూరు నగరంలోని జనహిత వాత్సల్య చిన్నారుల వృద్ధుల ఆశ్రమం నందు స్పెషల్ బ్రాంచ్ సబ్ ఇన్స్పెక్టర్ తోట్లు వెంకటేశ్వర్లు సతీమణి స్వర్గీయ తోట్లు విజయలక్ష్మి జ్ఞాపకార్థం 3వ సంవత్సరికం సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. చిన్నారులకు స్నాక్స్ అందజేశారు. వెంకటేశ్వర్లు విధి నిర్వహణలో నిజాయితీగా సేవలందించడంతో పాటు జనహిత వాత్సల్య ఆశ్రమం నందు పలుసార్లు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు అనాధ పిల్లలకు కొత్త బట్టలు అందించడం ప్రతి ఒక్క కార్యక్రమంలో సహకరిస్తూ వస్తున్న ఆయన సేవలను ఏపీజీఈఫ్ జిల్లా చైర్మన్ చేజెర్ల సుధాకరరావు కొనియాడారు. శనివారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో వాత్సల్య ఆశ్రమం ఆర్గనైజింగ్ సెక్రటరీ జీవీ సాంబశివరావు, మానవ సేవయే మాధవ సేవ టీం నిర్వాహకులు అరవ పరిమళ, ప్రపుల్ల, వాత్సల్య ఆశ్రమ సిబ్బంది మల్లిఖార్జున, గిరి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రామోత్సవం

**కోవూరు, జూన్ 1, ప్రభాతవార్త :** హనుమత్ జయంతి ముగింపు ఉత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి స్వామివారు ఒంటె వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి పూలంగి సేవ , పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా చేపట్టారు. స్వామివారి గర్భాలయాన్ని అత్యంత వైభవంగా పుష్పాలతో అలంకరించారు. అనంతరం స్వామివారు కన్నుల పండువగా గ్రామోత్సవంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ పర్వదినం సందర్భంగా స్వామివారిని కోవూరు సీఐ టీవీ శ్రీనివాసరావు, ఎస్సై రంగనాథ్ గౌడ్‌లు సందర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. గ్రామోత్సవంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు చేపట్టారు.



**ఘనంగా అన్నదానం :** కోవూరులోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో హనుమజ్జయంతి ఉత్సవాల ముగింపు సందర్భంగా శనివారం స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో సాంప్రదాయబద్ధంగా అభిషేకం, నాగవల్లి పత్రాలతో పూజలు నిర్వహించారు. ముగింపు సందర్భంగా కోవూరులోని శాంతినగర్‌కు చెందిన వేమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా అన్నదానం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ పూజా కార్యక్రమంలో రుత్వికులు శ్రీకాంతాచార్యులు, రాఘవాచార్యులు, సుబ్బయ్య స్వామి, జయప్రకాష్ స్వామి, తదితరులు ఉన్నారు.

## చుంచులూరులో ఘనంగా శ్రీహనుమాన్ జయంతి ఉత్సవాలు

**మర్రిపాడు, జూన్1,ప్రభాతవార్త :** మర్రిపాడు మండలం చుంచులూరులో శ్రీఅభయాంజనేయస్వామి దేవస్థానం వద్ద శ్రీహనుమాన్ జయంతి ఉత్సవాలను శనివారం గ్రామస్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థాన ప్రధాన అర్చకులు మురళీ కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో వివిధరకాల అభిషేకాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించి అన్నప్రసాదాలు స్వీకరించారు. పూజా కార్యక్రమాలకు ఉభయకర్తలుగా జొన్నా సత్యనారాయణ కుటుంబ సభ్యులు , అన్న ప్రసాద వితరణ కార్యక్రమ ఉభయకర్తలుగా దువ్వూరు జయదేవ్ కుటుంబ సభ్యులు వ్యవహరించారు.



## నిరుపయోగంగా స్త్రీ స్థానపు, మరుగుదొడ్లు గదులు



**విడవలూరు,జూన్ 1,ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ రామలింగేశ్వర స్వామి కొలువైన దేవస్థానం శ్రీ రాముడు కాలినడక నడకే పుణ్యక్షేత్రముగా గుర్తింపు పొందినది.అయితే ఆలయ ఈవో,గుమాస్తా,అవినీతికి పాల్పడి తప్పుడు లెక్కలు చూపిస్తూ వారికి నచ్చిన వారికి ఆలయ వేలంపాట నియమించడం ఆ గ్రామ ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది.ఎప్పటి నుండో ఉన్న రామలింగేశ్వర స్వామి ఆలయం జిల్లాలో నలుమూలల ఆదర్శ ప్రాయంగా మారింది అయితే ఇప్పటివరకు మహిళలకు కనీస వసతులు కల్పించడం లేదని,మరుగుదొడ్లు కూడా సక్రమంగా లేవని ప్రజలు ఆరోపిస్తున్నారు.దోచుకున్న వారికి దోచుకునంతగా ఆలయ నిర్వాహకులు చేసే అవినీతి జిల్లా అధికారులకు తెలియకపోవడం గమనార్హం జిల్లాలో ఎన్నో పుణ్యక్షేత్రాలు ఉన్నాయి వాటికి సంబంధించి మరుగుదొడ్లపై గట్టిగా ఏర్పాటు చేయడం చూస్తున్న విషయం అందరికి తెలిసిందే.కానీ రామతీర్థం రామలింగేశ్వర స్వామి ఆలయం ప్రాంగణంలో మాత్రం ఎలాంటి మౌనిక సదుపాయాలు మరుగుదొడ్లు సక్రమంగా లేకపోవడం చర్చనీయంశంగా మారింది.ఆలయం ఏర్పడినప్పుడు నుండి ఇప్పటివరకు సరైన పత్రాలు లేకపోవడం వారికి నచ్చిన వారికి వేలంపాటలో హాజరైన వారికి నియమించడం పలు అనుమానాలకు దారీ తీసింది. ఇకనైనా జిల్లా అధికారులు మత్తు నిద్రలో దిగి రామతీర్థం రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న అవినీతిని వెలకతీసి జరగబోవు బ్రహ్మోత్సవాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## ఉలవపాడు గ్రంధాలయంలో క్విజ్ పోటీలు



**ఉలవపాడు, జూన్ 1, ప్రభాతవార్త :** వేసవి విజ్ఞాన శిక్షణా తరగతుల్లో భాగంగా ఉలవపాడు శాఖా గ్రంధాలయంలో పాఠశాల విద్యార్థులతో ముందుగా వివిధ రకాల విజ్ఞాన పుస్తలు చదివించి తరువాత పిల్లల మేధా శక్తిని పరీక్షించే విధంగా క్విజ్ పోటీలను నిర్వహించారు. ఎక్కువ మంది విద్యార్థులను సమ్మర్ క్యాంపుకు పంపిస్తున్న వారి వారి తల్లిదండ్రులకు గ్రంధపాలకుడు దాసరి కోటేశ్వరరావు కృతజ్ఞతలు తెలియజేశారు. శనివారం నాడు జరిగిన శిక్షణా తరగతులకు మొత్తం 46 మంది విద్యార్థులు హాజరైనట్లు గ్రంధాలయ అధికారి తెలిపారు.

## హనుమాన్ చాలీసా భక్త బృందానికి జ్ఞాపికలు

**కోవూరు, జూన్ 1 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయస్వామి దేవ స్థానంలో హనుమజ్జయంతిని పురస్కరించుకుని గత 41 రోజులుగా హనుమాన్ చాలీసా భక్త బృందం క్రమం తప్పకుండా హనుమాన్ చాలీసా పారాయణాన్ని చేపట్టి భక్తులను ఎంతగానో అలరింపజేశారు. శనివారం హనుమజ్జయంతి ఉత్సవాల ముగింపు సందర్భంగా గత 41 రోజులుగా హనుమాన్ చాలీసా భక్త బృందం భక్తిశ్రద్ధలతో ఈ పారాయణాన్ని చేశారు. దీనిని పురస్కరించుకుని ఆ భక్తబృందం అందరికీ ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ జక్కంరెడ్డి కృష్ణారెడ్డి, సుభాష్ సేవా సంఘం అధ్యక్షుడు సురేష్‌రెడ్డి, భక్తులు ఉన్నారు.



## ఆడంబరంగా ఆరామమారుతి నిలయం నందు హనుమజ్జయంతి వేడుకలు



**కలువాయి. జూన్ 1, ప్రభాతవార్త** రామలక్ష్మణ జానకి జయబోలో హనుమాన్‌కి అంటూ అభయాంజ నేయ స్వామి వార్లను స్మరిస్తూ ఆరామ మారుతి నిలయం నందు హనుమజ్జయంతి వేడుకలను భక్తిశ్రద్దలతో వేడుకగా నిర్వహించారు. మండలంలోని కుల్లూరులో శనివారం హనుమజ్జయంతిని పురష్కరించుకుని స్వామి వారికి వేకువ జామున శుభ్రభాతంతో ప్రారంభమై స్వామివారికి పంచామృతాలు చేయడం విశేషంగా స్వామివారి మూలవిరాట్‌కు పాలాభిషేకం నిర్వహించారు. అదే విధంగా అభయాంజనేయస్వామికి ఆకుపూజ, సహస్రనామార్చనను మాజీ ఎమ్మెల్సీ, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర నాయకులు మాదాసు గంగాధరం, నలినమ్మ, మాదాసు యజ్ఞపవన్, అపర్ణ దంపతులు శివాలి ఆధ్వర్యంలో నిర్వహించారు. మధ్యాహ్నం పెద్దఎత్తున భక్తులకు తీర్ధ ప్రసాదాలతో పాటు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. సాయంత్రం స్వామివారికి వనమాలతో సహస్రనామార్చనతో పాటు విశేష పూజలను అర్చకులు నిర్వహించారు. అనంతరం స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులందరికి ప్రత్యేకంగా పండ్లు, ప్రసాదాలు పంపిణీ కార్యక్రమాన్ని డాక్టర్ కనకాల వెంకటేష్, డాక్టర్ శిల్ప దంపతులు, శ్రీరాగ్ ఆధ్వర్యంలో అందజేశారు. దేవస్థాన ప్రాంగణంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ప్రత్యేక పుష్పాలంకరణ, విద్యుత్ దీపాలంకరణ భక్తులను ప్రత్యేక ఆకర్షితులను చేశాయి. ఆంజనేయనామ స్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది.

**రాజుపాలెంలో:** మండలంలోని రాజుపాలెం సమీపంలోని పరమాదనంద ఆశ్రమంలో శనివారం హనుమజ్జయంతిని పురష్కరించుకుని భక్త ఆంజనేయస్వామి దేవస్థానంలో హనుమజ్జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా స్వామివారికి అభిషేకం, తపన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులందరికి అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ఉభయ కర్తలుగా ముక్కు ఆనంద్, ప్రసన్న దంపతులు వ్యహారించారు.

## కావలిలో ఘనంగా హనుమాన్ శోభయాత్ర



కావలి రూరల్ జూన్ 1 ప్రభాతవార్త : విశ్వహిందూ పరిషత్ కావలి బజారంగ్ దళ్ ఆధ్వర్యంలో శ్రీ వీరహనుమాన్ శోభా యాత్రను శనివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ యాత్రలో బారి బైక్ రాలి నిర్వహిండం జరిగింది. ఈ కార్యక్రమంలో తోలిత కావలి , మద్దురుపాడు అంజనేయ స్వామి అలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించి, అక్కడి నుంచి శోభయాత్ర ప్రారంభమై కావలి ముసునూరు అంజనేయస్వామి ఆలయం వద్దకు చేరుకొన్న అనంతరం రాలీ ముగిసింది. ఈ రాలీలో అధిక సంఖ్యలో బైక్‌లు పాల్గోనడం జరిగింది. ఈ కార్యక్రమంలో భజరంగ్ దళ్ సభ్యులు, పట్టణ ప్రజలు పాల్గోన్నారు.

## ఉదయగిరి ఎమ్మెల్యేగా మేకపాటి రాజగోపాల్‌రెడ్డి గెలుపు కాయం



**ఉదయగిరి, జూన్ 1, ప్రభాతవార్త :** ఉదయగిరి నియోజకవర్గం ఎమ్మెల్యేగా మేకపాటి రాజగోపాల్‌రెడ్డి,రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్‌రెడ్డిలు ఘన విజయం సాధించాలని ఏఎస్‌పేట దర్గాలో షావుకా రులు,వైసీపీ నాయకులు,ఎంఎ రియాజ్,ఎంఏ సలీం ల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గ ఎమ్మెల్యేగా మేకపాటి రాజగోపాల్‌రెడ్డి గెలవడం కాయమని, అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఘన విజయం సాధిస్థారని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఉప్పుటూరి హరి,వైసీపీ నాయకులు ఎంఎ అజర్, షారుక్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా హనుమజ్జయంతి వేడుకలు

**సీతారామపురం జూన్ 1 ప్రభాతవార్త :** సీతా రామ పురం మండలంలోని ఒగూరువాండ్ల పల్లి గ్రామంలో ఒగూరు వీరాంజనేయులు నేతృత్వంలో హనుమాజ్జయంతి ఉత్సవాలు పెద్దఎత్తున నిర్వహించారు. ఉదయం 6 గంటల నుండి పూజా కార్యక్రమాలు నిర్వ హించారు. స్వామి వారికి ప్రత్యేకాభిషేకాలు,ఆకు పూజలు చేశారు. అనంతరం మద్యహ్నం 12 గంలనుండి బేరి అజయ్‌రెడ్డి ఉభయ కర్తలుగా అన్నదానం నిర్వహించారు. పెద్ద ఎత్తున ప్రజలు పాల్గోని స్వామి వారిని దర్శించుకొనితీర్ధప్రసాదాలు స్వీకరించారు.



## ట్రాక్టర్‌ను ఢీకొన్న అంబులెన్స్ : ఇద్దరికి గాయాలు

**మనుబోలు, జూన్ 1, ప్రభాతవార్త :** చెన్నై-కలకత్తా 16వ నెంబరు జాతీయ రహదారిపై వీరంపల్లి రోడ్డు వద్ద శనివారం తెల్లవారు జామున 5గంటల సమయంలో గూడూరు నుండి నెల్లూరు వైపు వెళ్తున్న ప్రైవేటు అంబులెన్స్ ట్రాక్టర్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో అంబులెన్స్ డ్రైవర్ కే.సురేష్ తలకు గాయమైంది. అలాగే ట్రాక్టర్ ట్రక్కులో ప్రయాణిస్తున్న శీనయ్య చేతికి రక్తగా యం అయినట్లు ఎస్సై అజయ్‌కుమార్ తెలిపారు. ట్రాక్టర్ డ్రైవర్ ఏపూరు వేణుకు కూడా చిన్న గా యాలు తగలడంతో గూడూరు ప్రభుత్వ ఆసు పత్రికి తరలించారు. ఎస్సై అజయ్‌కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.



## ఎమ్మెస్సార్ డిగ్రీ కాలేజీలో క్యాంపస్ ప్లేస్‌మెంట్స్



**కావలి రూరల్ జూన్ 1 ప్రభాతవార్త :** కావలి పట్టణంలో కో-అపరేటివ్ కాలనీలోని ఎమ్మెస్సార్ డిగ్రీ కళాశాలలో శనివారం ఫస్ట్ సోర్స్ కంపెనీ క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ నిర్వహించింది. ముంబై, బెంగుళూరు, హైదరాబాద్, చెన్నై వేదికగా గల ఫస్ట్‌స్టోర్స్ కంపెనీ నిర్వహించిన ఈ ప్లేస్‌మెంట్స్‌లో 52 మంది ఎమ్మెస్సార్ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎంపికైనారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ గుంటుపల్లి రాజ్‌కుమార్ చౌదరి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఉద్యోగాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో కళాళాలలో క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ నిర్వహిస్తున్నామని తెలిపారు. మొత్తం 192 మంది విద్యార్థులు ఈ ఎంపికలో పాల్గొన్నారని, వివిధ రౌండ్లు నిర్వహించిన అనంతరం కంపెని ప్రతినిధులు 52 మందిని విద్యార్థులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఎంపికైన వారు కస్టమర్స్ స్టోర్స్ అసోసియేట్‌గా పనిచేయవలసి ఉందని తెలిపారు. వారి వేతనం రూ. 3లక్షలుగా ఉంటుందని తెలిపారు. ఇప్పుడు ఎంపిక కాని వారికి జూన్ 3వ తేది సోమవారం బెంగుళురు వేదికగా గల రైనెక్స్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటేడ్ వారు క్యాంపస్స ప్లేస్‌మెంట్స్ నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ హెచ్‌ఆర్ సుమిత్ కుమార్, అనిల్, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## శ్రీ హనుమాన్ శోభయాత్రను జయప్రదం చేయండి



నెల్లూరురూరల్ జూన్ 1,ప్రభాతవార్త: నెల్లూరు నగరంలో ఈ నెల 2వ తేదీ ఆదివారం హిందూ చైతన్య వేదిక ఆధ్వర్యంలో జరగబోయే శ్రీ హనుమ భక్త శోభాయాత్రను జయప్రదం చేయాలని హిందూ చైతన్య వేదిక నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్థానిక మూలాపేటలోని కోనేటిమిట్ట ఆంజనేయ స్వామి ఆలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బుద్ధికి,కార్యసాద్ధికి,స్వామి భక్తికి,పరాక్రమానికి,హనుమంతుడు నిదర్శనమని,హనమంతుని యొక్క గుణగుణాలను సమాజం పునికిపుచ్చుకోవాలనే సదాశయంతో హనుమాన్ శోభయాత్రలను,ఆయన భక్తులను సమీకరించుకొని గత కొన్ని సంవత్సరాలుగాఈ నిర్వహిస్తూ వస్తున్నామని తెలియజేశారు.గతంలో నిర్వహించిన శోభాయాత్రలకు ప్రజల నుండి విశేష స్పందన లభించిందని,అదేవిధంగా ఈ ఏడాది కూడా జూన్ 2వ తేదీ ఆదివారం నాడు సాయంత్రం మూడు గంటలకు నెల్లూరు నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం నుండి ఈ శోభాయాత్ర మొదలై కెవిఆర్ పెట్రోల్ బంక్,ఆర్టీసీ బస్టాండ్,మద్రాస్ బస్టాండ్,వి ఆర్ సి సెంటర్.గాంధీబొమ్మ శివాజీ సెంటర్,ఏసీ సెంటర్,కనకమహల్ మీదుగా బోసు బొమ్మ,ఆత్మకూరు బస్టాండ్,స్టోన్ హౌస్‌పేటలోని ఆర్.ఎస్.ఆర్ మున్సిపల్

పాఠశాల వరకు ఈ శోభాయాత్ర సాగుతుందని,నెల్లూరు ప్రజలు,హనుమ భక్తులు,హిందూ బంధువు అందరూ కుటుంబ సమేతంగా ద్విచక్ర మోటారు వాహనాలతో శోభాయాత్రలో పాల్గొనాలని తెలిపినారు.ఈ యాత్రలో పాల్గొన్న భక్తులు చివరిగా ఆర్ ఎస్ ఆర్ ఎం హై స్కూల్ లో అయోధ్య నుండి తీసుకువచ్చిన ప్రతిమలతో ఏర్పాటు చేసివున్న శ్రీరామ దర్బార్ ను సందర్శించి హనుమ భక్త శోభాయాత్రను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో హిందూ చైతన్య వేదిక రాష్ట్ర నాయకులు నాగ శ్రీనివాస్,కాకు మురళి రెడ్డి,జిల్లా కన్వీనర్ పీ.జీ మహేష్,పి ఎన్ వి సాయి,పువ్వాడి శంకరయ్య,ప్రణీత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.